మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

దేవక్కపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

బెజ్జంకి, మార్చి 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామంలో గురువారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, శివసత్తుల ఆటపాటలతో బోనాలను గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కరివేద మహిపాల్‌రెడ్డి, రావుల రామకృష్ణారెడ్డి, ఒంటెల సంతప్‌రెడ్డి, జంగిడి సంజీవ రెడ్డి, జంగిడి దేవారెడ్డి, రెడ్డి సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాన్ని ఎడిఎ తనిఖీ

కంగ్టి, మార్చి 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని తడ్కల్‌లోని ఎరువుల దుకాణాన్ని గురువారం నారాయణఖేడ్ వ్యవసాయ సాహాయ సంచాలకులు నూతన్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలోని రికార్డులను పరిశీలించి నిర్వాహకుకు పలు సూచనలు చేశారు. దుకాణంలో సరుకులు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రశీదులు అందచేయాలని, రైతులకు అందచేసిన సరుకుల వివరాలను విధిగా నమోదు చేయాలని ఆదేశించారు.

ఎరువుల దుకాణాన్ని తనిఖీచేస్తున్న నూతన్‌కుమార్

గోటితో ఒలిచిన వడ్లను రామరాజుకు అందజేస్తున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక

కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న జడ్జి ప్రియాంక

గజ్వేల్, మార్చి 27 (ప్రభాతవార్త): భద్రాచల సీతారాముల కళ్యాణానికి శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ అందించే కోటి తలంబ్రాల దీక్షలో గురువారం గజ్వేల్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.ప్రియాంక పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి రామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రామకోటి రామరాజుకు అందజేశారు. అనంతరం జడ్జి ప్రియాంక మాట్లాడుతూ మొదటిసారిగా ఈ గోటి తలంబ్రాల కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. భద్రాచలం వెళ్లలేకపోయినా మన చేతులతో ఒలిచిన తలంబ్రాలు భద్రాచల సీతారాముల కళ్యాణానికి వెళ్లడం అదృష్టమన్నారు. ప్రతి ఒక్కరు హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలని, ఇలాంటి పుణ్య కార్యక్రమంలో మమ్మల్ని భాగస్వామ్యంచేసిన రామకోటి రామరాజును అభినందించారు.

ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు తోడ్పాటు

-జిల్లా సహకార అధికారి నాగమణి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సహకార అధికారి నాగమణి

గజ్వేల్, మార్చి 27 (ప్రభాతవార్త): అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 పురస్కరించుకొని జిల్లా సహకార అధికారి నాగమణి ఆధ్వర్యంలో గురువారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి నాగమణి మాట్లాడుతూ సహకార సంఘ ఉద్దేశాలు, సహకార సూత్రాలు, సహకార సంఘాలు చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. సహకార సంఘాల ద్వారా సమాజం ఏవిధంగా అభివృద్ధి చెందవచ్చో, సామాజిక ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘాల పాత్ర గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఫీల్డ్ ఇంచార్జ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌రెడ్డి, రఘోత్తంరెడ్డి, గౌతమ్, డిసిసిబి మేనేజర్ సౌభాగ్య, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, రవీందర్‌రెడ్డి, ఏఎంసి కార్యదర్శి జాన్‌వెస్లీ, పిఏసిఎస్ సీఈఓ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించిన జిల్లా హౌసింగ్ పిడి

దామరచెకువులో ఇంటిపనులను పరిశీలిస్తున్న పిడి మాణిక్యం

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 27, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను ప్రభుత్వం తాపీ మేస్త్రీలకు శిక్షణ విధంగానే చేపట్టాలని జిల్లా హౌసింగ్ శాఖ పీడీ మాణిక్యం సూచించారు. గురువారం రామాయంపేట మండలం దామరచెరువు గ్రామాన్ని సందర్శించి, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పునాదులు, బేస్‌మెంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రామాయంపేట మండలానికిగాను ఫైలట్ ప్రాజెక్టు గ్రామంగా దామరచెరువును ఎంపిక చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పునాదులు, బేస్‌మెంట్ స్థాయిలో లబ్దిదారులు, తాపీమేస్త్రీలు పనులు ఎలా చేస్తున్నారన్న విషయంలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం న్యాక్ ద్వారా తాపీమేస్త్రీలకు శిక్షణలో ఇచ్చిన ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఆయన వెంట మండల ఎంపీడీవో శాజీలొద్దిన్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జోస్నా, పాల్గొన్నారు.

జాతీయస్థాయి జూడో క్రీడా పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి

కోహెడ, మార్చి 27, ప్రభాతవార్త : మండల పరిధిలోని నాగసముద్రాల తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న చరణ్ 24న హైదారాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి జూడో 100 వెయిట్ కేటగిరి క్రీడలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఈనెల 28 నుంచి 31 వరకు ఉత్తరాఖండ్ డెహ్రాడూన్‌లో పిస్టల్ వీడ్ స్కూల్‌లో జరిగే జాతీయ స్థాయి జూనియర్ జూడో పోటీలలో పాల్గొంటారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనా విద్యార్థిని జిల్లా జూడో అధ్యక్షులు నంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ నర్సింలు తదితరులు అభినందించారు.

జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైన విద్యార్థి చరణ్

జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవాలను

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరపాలి

జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: భారత జాతికి ఎనలేని సేవలు అందించిన బాబు జగ్జీవన్‌రామ్, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరపాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం వచ్చే నెల 5న బాబుజగ్జీవన్‌రామ్, 14న డాక్టర్ బి.ఆర్.అంబే ద్కర్ జయంతి ఉత్సవాలు జిల్లా షెడ్యూల్ కలాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమా లపై జిల్లాలోని వివిధ దళిత సంఘాల నాయకు లతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం ప్రభుత్వం ఒక్కో జయంతికి రూ.లక్ష గ్రాంట్‌ను మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా కేంద్రంలోనే సభలు నిర్వ హించి అక్కడికే జిల్లా ప్రముఖులను అందర్నీ ఆహ్వా నిస్తున్నట్లు తెలిపారు. ఈ మహోన్నతమైన వ్యక్తుల జయంతి ఉత్సవాలలో కులాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమం లో దళిత సంఘాల పాత్ర అత్యంత ముఖ్యమైవి.. ఇలాంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ప్రతి ఒక్కరికీ తెలిసేలా కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలన్నారు. మహ నీయుల చరిత్రలను నేటితరం యువతకు తెలిసే లాగా ఉత్సవాలు నిర్వహించేలా చేయడం మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ అధికారి ఎం.డి.హమీద్, వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

డంపింగ్ యార్డ్ రద్దు చేసే వరకు పోరాటం ఆగదు

గుమ్మడిదల, మార్చి 27, ప్రభాతవార్త : గుమ్మడిదల మండలం నల్లవల్లి ప్యారానగర్ లో ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డ్ రద్దు చేసేవరకు పోరాటం ఆగదని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. డంపింగ్ యార్డ్ వల్ల పర్యావరణ, ఆరోగ్యం సమస్యలు పెరుగుతాయి. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా గుమ్మడిదల మండల కేంద్రంలో మండల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష 51 రోజుకు చేరుకుంది. రిలే నిరాహార దీక్షలో టెంట్‌హౌస్ ఫ్రెండ్స్ దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ చిమ్ముల జయపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ రాష్ట్ర రైతు సంఘాల సమైక్య మాజీ అధ్యక్షులు మంద బలరాంరెడ్డి, సిపిఐనాయకులు దోమడుగు బాల్‌రెడ్డి, రైతు సంఘం అధ్యక్షులు సదానందరెడ్డి మాజీ అధ్యక్షులు పోచుగారి మోహన్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్‌రెడ్డి, కాలకంటి రవీందర్‌రెడ్డి, ముత్యాల రవీందర్‌రెడ్డి, బుచ్చగారి బాల్‌రెడ్డి, ఆలేటి వెంకటరెడ్డి, జేఏసీ నాయకులు మంద భాస్కర్‌రెడ్డి, ఎస్. జైపాల్ రెడ్డి, బుచ్చగారి రాంరెడ్డి, ఆంజనేయులు, చంద్రారెడ్డి, సాయిప్రతాప్, సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, అంజిగౌడ్, యాదగిరి, అయూబ్, తుడుం రవి, బిక్షపతిరెడ్డి, శ్రీనివాస్, సత్యనారాయణ, నర్సింలు, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న జెఏసి చైర్మన్ చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి తదితర నాయకులు

గణపతి దేవస్థానం భూమి హద్దులను పరిశీలిస్తున్న ఈఓ ఎన్.లావణ్య

శ్రీ సిద్ధి గణపతి దేవాలయ భూమి పరిరక్షణకు కృషి

గణేష్ దేవస్థానం ఈఓ లావణ్య

పటాన్‌చెరు,మార్చి 27,ప్రభాతవార్త: దేవాలయాల భూముల పరిరక్షణకు కృషిచేస్తానని గణేష దేవస్తానం ఈఓ ఎన్.లావణ్య తెలిపారు. గురువారం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామ సమీపంలోని గణేష్‌గడ్డ శ్రీసిద్ధి గణపతి దేవస్థానానికి సంబంధించిన భూమి హద్దులను గ్రామ పెద్దలతో కలిసి ఈఓ లావణ్య పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆలయ భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ఉన్న భూమి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. దేవాలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు చేపడుతున్నామని తెలిపారు. శ్రీసిద్ధిగణపతి దేవాలయం అభివృద్ధికి భక్తులు, ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారుల సలహాలు, సూచనలతో దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన ఆత్మ కమిటీ సభ్యులు

కొండపాక, మార్చి 27, ప్రభాతవార్తన: మూడు రోజుల క్రితం అత్మ కమిటీ డైరెక్టర్‌లుగా ఎన్నికైన కొండపాక మండలానికి చెందిన 3 డైరెక్టర్‌లు పబ్బోజు వీరబ్రహ్మం, దుంపలపల్లి శ్రావణ్, అకారం సరోజలు గురువారం కొండపాక ఎంపిడిఓ వెంకటేశ్వర్‌ను, తహసీల్దార్ దిలిప్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక నుండి అధికారిక కార్యక్రమాలకు హాజరుకావాలిన సూచించారు, ఈ సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ మాట్లాడుతూ 3గురు డైరెక్టర్‌లు రైతుల కోసం పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి అనంతుల నరేందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రుల మల్లేశం, జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షుడు వడ్డకొండ రవీందర్, నర్సింగరావు. నాగరాజు. బ్రహ్మం, రాజయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌ను కలిసిన ఆత్మకమిటీ సభ్యులు

ఆధునిక మార్పులతోనే భవిష్యత్తుకు బాటలు

గీతం టెడ్‌ఎక్స్‌లో నిపుణులు

పటాన్‌చెరు, మార్చి 27, ప్రభాతవార్త: మార్పు అనివార్యమని, దానిని అందిపుచ్చుకుని వర్తమాన పరిస్థితులకు అనుగుణంగా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని టెడ్‌ఎక్స్ వక్తలు సూచించారు. హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ ఆధ్వర్యంలో ‘టెడ్‌ఎక్స్ గీతం హైదరాబాద్ 2025ని గురువారం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకత్వం, విద్య, పాలన, మీడియా, ఆర్థిక శాస్త్రం, భావోద్వేగ మేధస్సుపై లోతైన అవగాహనను వక్తలు కల్పించి, ఆహూతులలో అర్థవంతమైన చర్చను లేవనెత్తారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి, రక్షణ శాఖల మాజీమంత్రి ఎం.ఎం.పల్లంరాజు టెడ్ టాక్స్‌ను ప్రారంభిస్తూ, చిన్న వయస్సులోనే పిల్లలను స్వయం సమృద్ధం చేయాలని, పాఠశాల విద్య నాణ్యతను పెంచాలని, నైతిక విలువలు, నీతి, పర్యావరణ స్పృహను పాఠ్యాంశాలలో చేర్చాల్సిన తక్షణ ఆవశ్యకతపై ఆయన ఆకర్షణీయమైన ప్రసంగం చేశారు. విద్యారంగం, పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గించడం, ప్రభుత్వం, ఆర్థికసంస్థలు, వ్యవ స్థాపకుల మధ్య చురుకైన భాగస్వామ్యాలను పెంపొందించడం తప్పనిసరని ఆయన పేర్కొన్నారు. మేధో సంపత్తి, ఆవిష్కరణలలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టడానికి పరిశోధనా పెట్టుబడులను గణనీయంగా పెంచాల్సిన ప్రాముఖ్యతను పల్లం రాజు నొక్కి చెప్పారు. న్యూస్ మొబైల్ వ్యవస్థాపకుడు, ఎడిటర్ ఇన్ చీఫ్ సౌరభ్ శుక్లా మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో జర్నలిజం అభివృద్ధి చెందుతున్న అంశాన్ని ప్రస్తావించారు.సంచలనాత్మకతకంటే వాస్తవ ఖచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన గీతం విద్యార్థులకు సూచించారు. బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని రూపొందించడంలో చారిత్రక అవగాహన పాత్రను సౌరబ్ నొక్కి చెప్పారు.సెలబ్రిటీ యాంకర్, జర్నలిస్టు, కవయిత్రి, అతికా ఫరూఖీ మాట్లాడుతూ, సినిమా సమాజంపై చూపే ప్రభావాన్ని, అది అందించే శక్తివంతమైన సందేశాలను వివిధ చిత్రాలను ఉదహరిస్తూ నొక్కి చెప్పారు. ప్రజల అవగాహనను రూపొందించడంలో, సామాజిక మార్పును ప్రభావితం చేయడంలో మీడియా పరివర్తనశక్తి గురించి ఆమె వివరించారు. ప్రముఖ ఆర్థికవేత్త, భారత 13వ ఆర్థిక కమిషన్ పూర్వ సలహాదారు డాక్టర్ రతిన్‌రాయ్, జాతీయ పురోగతిని నడిపించడానికి ఆర్థిక పరివర్తన, స్థిర మైన వృద్ధి, వ్యూహాత్మక విధాన రూపకల్పనపై విలువైన అవగాహనను కల్పించారు. ది లెర్నింగ్ కర్వ్ ఫౌండేషన్ సహ వ్యవస్థాపకుడు, ముఖ్య కార్య నిర్వహణాధికారి సుబ్బు పరమేశ్వరన్ మాట్లాడుతూ, నిజమైన ఆవిష్కరణ అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా ఉపయోగించడంలో ఉందని, అర్థవంతమైన మార్పును సృష్టించాలనే నిజాయితీ గల ఉద్దేశంతో నడపబడుతుందని చెప్పారు.



గీతం విద్యార్థులు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

రామోజీ ఫిలిం సిటీలో పేదలకు కేటాయించిన

భూములను పేదలకే ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి: సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని అరెస్టు చేయడం అప్రజాస్వామికమని.. రామోజీ ఫిలిం సిటీలో పేదలకు కేటాయించిన భూములను పేదలకే ఇవ్వాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అన్నారు. గురువారం సిపిఎం జిల్లా కార్యాలయం కార్మిక కర్షక భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 18 యేండ్ల క్రితం ఇండ్లు లేని పేదలకు పటాలిచ్చిన ప్రభుత్వ ఆ స్థలాలను రామోజీ యాజమాన్యం అక్రమించి రోడ్లు మూసివేసి పట్టాలున్న పేదలను అడ్డుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు ప్రత్యామ్నాయం కూడా చూపకుండా 18 యేండ్ల నుంచి ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం పేదలకు ఆ ఇంటి స్థలాలను అప్పగించాలని ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలన్నారు. ప్రజా ఉద్యమాలను నిర్బందాల ద్వారా ప్రభుత్వాలు అడ్డుకోలేవని పట్టాలు ఉన్న పేదలందరికీ ఇల్లు కట్టించి ప్రభుత్వం ప్రజా పాలనగా రుజువు చేసుకోవాలని లేని పక్షంలో గత ప్రభుత్వాలకు చెప్పిన బుద్ధి ఈ ప్రభుత్వానికి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు గోపాలస్వామి, శశిధర్, చొప్పరి రవికుమార్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయంలోకి విలేకరులకు అనుమతి లేదు

-రెవెన్యూ కార్యాలయ గేటుకు స్టిక్కర్లు

విలేకరులకు అనుమతి లేదంటూ రెవెన్యూ కార్యాలయానికి స్టిక్కరు అంటించిన దృశ్యం

కంగ్టి, మార్చి 27, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయ మెయిన్ గేటుకు విలేకరులకు కార్యాలయంలోకి అనుమతి లేదంటూ స్టిక్కర్లు అంటించారు. కార్యాలయ ముఖ ద్వారానికి అనుమతి లేదంటూ స్టిక్కర్లు అంటించిన విషయాన్ని తెలుసుకున్న మండల విలేకరులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యాలయానికి చేరుకుని స్టిక్కర్లను చూసి ముక్కున వేలేసుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో సమయం సందర్భం లేకుండా అక్రమంగా పనులు (అక్రమ లేఔట్లకు పర్మిషన్, రిజిస్ట్రేషన్ తదితర) కొనసాగుతున్నందునే విలేకరులు అక్రమాలను బట్టబయలుచేస్తారన్న భయంతో కార్యాలయ గోడలకు అనుమతి లేదంటే స్టిక్కర్లు అంటించి ఉంటారని ఆయాపార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు చర్చించుకుంటున్నారు. రెవిన్యూ కార్యాలయానికి విలేఖరులు అనుమతి లేదంటూ తహసీల్దార్ అబ్దుల్ నజీమ్ ఖాన్ స్టిక్కరు అంటించిన విషయాన్ని ఆర్‌డిఓ అశోక్ చక్రవర్తి దృష్టికి తీసుకుపోగా కార్యాలయంలోకి రావద్దు అనే అధికారం ఏ అధికారికి లేదని, రెవిన్యూ కార్యాలయ గోడలకు అంటించిన స్టిక్కర్లను తొలగించాలని తహసీల్దార్‌కు ఆదేశించినట్లు పేర్కొన్నారు. అడిగే స్వేచ్ఛ ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిందని ఆర్‌డిఓ వివరణ ఇచ్చారు.

దివ్యాంగులకు ఇంటర్వ్యూలు

కొండపాక, మార్చి 27, ప్రభాతవార్త : కుకునూరుపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం 2024=2025 సంవత్సరానికి సంబంధించిన 6 మంది దివ్యాంగులకు దివ్యాంగుల సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు ఎంపిడిఓ రాంప్రసాద్ తెలిపారు, కార్యక్రమంలో ఎంఎస్ఓ నాగమణి, ఎపిఎం మగ్దుం అతీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఇందిర తదితరులు పాల్గొన్ని దివ్యాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు అయన తెలిపారు.

చెట్టును ఢీకొన్న ఆటో: డ్రైవర్ మృతి

ములుగు, మార్చి 27 (ప్రభాతవార్త): చెట్టును ఆటో ఢీకొట్టడంతో డ్రైవర్ మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని కొత్తూరు గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. ములుగు ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు మండలం కొక్కొండ గ్రామానికి చెందిన ఆశెల్లి అనిల్‌గౌడ్(30) ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. బుధవారం బస్వాపూర్ గ్రామం నుండి కొత్తూరు గ్రామానికి ఆటోలో అతివేంగంగా అజాగ్రత్తగా వెళ్తుండగా రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొన్నాడు. దీంతో అనిల్‌గౌడ్‌కు తీవ్ర గాయాలు కాగా లక్ష్మక్కపల్లిలోని ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తోటపల్లి శివారుల్లోని డంపులు మాయం

బెజ్జంకి, మార్చి 27, ప్రభాతవార్త : ఇండ్ల మధ్యలో ఇసుక డంపులు ఉన్నాయనే సమాచారం మేరకు బుధవారం రెవెన్యూ, పోలీసు అధికారులు డంపులను సీజ్ చేసి రాత్రి సమయాల్లో ఇసుకను తరలించకుండా గస్తీ నిర్వహించినా గ్రామ శివారుల్లోని పదుల సంఖ్యలో ఉన్న ఇసుక నిల్వలు మాత్రం రాత్రికి రాత్రే మాయమయ్యాయని అసలు ఇండ్ల మధ్యలో ఉన్న డంపులను సీజ్ చేసి గ్రామ శివారుల్లో ఉన్న ఇసుక నిల్వలను గుర్తించకోవడం వెనక అంతర్యమేమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు గ్రామంలో గస్తీ నిర్వహించినప్పటికి గ్రామ శివారుల్లోని ఇసుక డంపులు ఎలా మాయమయ్యాయని గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

మాయమైన ఇసుక డంపుల దృశ్యం

చిక్కడపల్లి శ్రీవారి ఆలయం హుండీ ఆదాయం రూ.16లక్షల 22వేల154

-వెంకన్న హుండిలో విదేశీ కరెన్సీ

లెక్కింపు నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామి హుండి లెక్కింపు గురువారం జరిగింది. మొత్తం 63రోజులకుగాను ఆలయానికి రూ.16లక్షల22వేల154 ఆదాయం లభించింది. గురువారం ఆలయం వ్యవస్థాయ వంశీయుడు జి.రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో ఎస్.అన్నపూర్ణ, ఇన్‌స్పెక్టర్ బి.సురేఖ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో నోట్లు రూ.15లక్షల38వేల074 కాగా, కాయిన్స్ రూపేణ రూ.84వేల080, విదేశీ నగదులో భాగంగా అమెరికన్ డాలర్లు 27, యురోలు 50, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యుఏఈ) దిరమ్స్ ఐదును కొందరు అజ్ఞాతభక్తులు హుండిలో వేశారు. దేవాలయం అభివృద్ధి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆలయం నిర్వాహకులు కోరారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ చిక్కడపల్లి శాఖ బ్యాంక్ అధికారులు, దేవాలయం సిబ్బంది తదితరులు లెక్కింపులో పాల్గొన్నారు.

తార్నాక లేబర్ అడ్డాలో చలివేంద్రం ప్రారంభం

తార్నాక లేబర్ అడ్డాలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ మేయర్ బండకార్తిక చంద్రారెడ్డి

తార్నాక, మార్చి 27 ప్రభాతవార్త : తార్నాకలో మహంకాళి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న ఆధ్వర్యంలో తార్నాక సేయింట్ ఆన్స్ స్కూల్ లేబర్ అడ్డా వద్ద గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తీక చంద్ర రెడ్డి పాల్గొని చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్ యాదవ్, కొన్నె సంపత్, పోచయ్య యాదవ్, నాగేశ్వర్‌రెడ్డి, శారద మల్లేష్, అనిత, రామువర్మ, కిరణ్ కుమార్‌తో పాటు రాష్ట్ర బిజెపి నాయకులు జిల్లా బిజెపి నాయకులు డివిజన్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

నాచారం ఈద్గా మరమ్మతు పనుల పరిశీలన

ఈద్గాలో మరమ్మతు పనులను పరిశీలిస్తున్న కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

తార్నాక, మార్చి 27 ప్రభాతవార్త : నాచారం ఎర్రగుంటలో ఉన్న ఈద్గా మరమ్మతు పనులను కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పరిశీలించారు. రంజాన్ పండుగ సందర్భంగా నాచారం ఎర్రకుంట ఈద్గాలో సుమారు రెండువేల మంది ముస్లింలు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. అలాంటి ఈద్గాలో చాలావరకు పిచ్చి మొక్కలు అలాగే గడ్డి ఉండడంతో కార్పొరేటర్ గురువారం ప్రత్యేక చొరవ తీసుకొని ఈద్గా మొత్తం శుభ్రపరిచే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేష్,నాయకులు సాయి జన్ శేకర్,దాసరి కర్ణ,మంగోల్, శివకుమార్, కట్ట బుచ్చన్న గౌడ్,వాసు, కెప్టెన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్,మార్చి 27 ప్రభాతవార్త: పేద ప్రజల సంక్షేమం కోసం అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. 1 వార్డు నేతాజీ నగర్‌కు చెందిన సంధ్య, పెన్షన్‌లైన్‌కు చెందిన నూర్జాబేగం, సంజీవయ్య నగర్‌కు చెందిన పి.వాసులు అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్యం కోసం మేడ్చెల్ ఎమ్మెల్యే సి.హెచ్.మల్లారెడ్డి కోటా కింద మంజూరైన సిఎం.ఆర్.ఎఫ్ చెక్కులను గురువారం జె.ఎం.ఆర్.చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ డైరెక్టర్ రామక్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు అసీన్‌ఖాన్, విజయ్, ఇమ్రాన్, నర్సింగ్‌రావ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో రిజర్వేషన్లకు ప్రధాన కారణం సర్‌సయ్యద్ అమ్మద్‌ఖాన్ : విజిఆర్ నారగోని

సైఫాబాద్, మార్చి 27 ప్రభాతవార్త: భారతదేశంలో రిజర్వేషన్‌లు రావడానికి ప్రధానమైన కారకులు మహాజ్ఞాని సర్ సయ్యద్ అమ్మద్‌ఖాన్ అని ఆయన సేవలు మరువలేనివని నేషనల్ పొలిటికల్ జెస్టిస్ ఫ్రంట్ ఛైర్మన్ వి.జి.ఆర్.నారగోని చెప్పారు.1909లో బ్రిటిష్ పరిపాలనలో 9 ప్రసిడెన్సీలలో ముస్లిం సమాజానికి రాజకీయ రిజర్వేషన్‌లు లభించాయని, ఆ తరువాత బ్రాహ్మణేతరులకు, సిక్కులకు, అంటరాని కులాలకు, మహిళలకు రాజకీయ రిజర్వేషన్‌లు లభించాయని ఆయన వివరించారు. సర్ సయ్యద్ అమ్మద్‌ఖాన్ 128వ జయంతి సభ గురువారం బిసి కార్యాలయంలో జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వి.జి.ఆర్.నారగోని మాట్లాడుతూ సర్ సయ్యద్ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు, వర్గాలకు అసెంబ్లీలో రాజ్యాధికార ప్రాతినిధ్యం సాధించుకోవడానికి సమయం అసన్నమైందని తెలిపారు. ఈ జయంతి సభలో ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.బి.శ్రీధర్, మీనగా గోపి బోయ, సి.పరమేశ్వరి, హైదరాబాద్ స్టేట్ పార్టీ అధ్యక్షుడు గుండు అంజయ్యనేతాజీ, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వారు సర్ సయ్యద్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సమస్యలతో సతమతమవుతున్న లక్ష్మీనగర్ కాలనీ ప్రజలు

- మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ

మణికొండ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీలో పర్యటిస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకుల దృశ్యం

నార్సింగి, మార్చి 27 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ వాసులు సమస్యలతో సతమతం అవుతున్నారని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ పేర్కొన్నారు. గురువారం బిఆర్ఎస్ నాయకుల బృందం లక్ష్మీనగర్ కాలనీలో పర్యటించి, అక్కడి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్‌లో కన్నా మణికొండ మున్సిపాలిటీలోనే అధికారులు ఆస్తి పన్నులు అధికంగా వసూలు చేస్తుండడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. ఈ ఆస్తి పన్ను పెంచుతున్నట్లు మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఏమాత్రం చర్చించకుండా ఏకపక్షంగా పెంచి, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ప్రజలను ఇబ్బందులలోకి నెట్టారని ఆరోపించారు. వర్షాకాలంలో వరదనీరంతా ఈ కాలనీలోని ఇళ్లను ముంచుతుందని, ఎన్నిమార్లు ఈ సమస్యను పరిష్కరించాలని, పాలకులు, అధికారులను కోరినా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు తెలిపారన్నారు. ఇష్టానుసారంగా రోడ్లను తవ్వుతున్నారని, కొత్తరోడ్డు వేయకుండా, కేవలం ప్యాచ్ వర్కులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్, మంచినీరు, కరెంటు, ఆస్తిపన్నుల సమస్యలతో లక్ష్మీనగర్ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను మున్సిపల్ కమీషనర్‌కు విన్నవించి పరిష్కారమయ్యేలా మావంతు పోరాడుతామని సీతారాం ధూళిపాళ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉపేంద్రనాథ్‌రెడ్డి, ధన్‌రాజ్, నరేందర్, శ్రీకాంత్, విఠల్, మల్లేష్, దిలీప్, కిరణ్, రాజేంద్రప్రసాద్, భానుచందర్, సుమనళిని, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులను ప్రోత్సహించడం అభినందనీయం

- సినీ ప్రొడ్యూసర్ అంబికా కృష్ణ

హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్త: డిజిటల్ మీడియా నుంచి నాణ్యమైన వార్తలతో పాటు స్ఫూర్తినిచ్చే కథనాలు రావాలని ప్రముఖ సినీ ప్రొడ్యూసర్ అంబికా కృష్ణ అన్నారు. గురువారం ఫిలింఛాంబర్‌లోని రామానాయుడు కళామండపంలో జరిగిన వీబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఫిలిం అండ్ టీవీ డైరెక్టరీ ఆవిష్కరణ, డిజిటల్ మీడియా జర్నలిస్టుల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యుగంలో డిజిటల్ మీడియాకు హద్దులు లేకుండా పోయిందని టాలెంట్, వార్తలపై అవగాహన ఉన్న ఎంతో మంది జర్నలిస్టులుగా మారుతూ వార్తలు అందిస్తున్నారని అన్నారు. కొన్ని సార్లు మెయిన్ స్ట్రీమ్ మీడియాను డిజిటల్ మీడియా దాటేస్తుందేమోనని కూడా అనిపిస్తుందని మెయిన్ స్ట్రీమ్ సంస్థలు కూడా ఇప్పుడు డిజిటల్ జర్నలిజంలో దూసుకెళ్తున్నాయని అన్నారు. మా అసోసియేషన్ ఈసీ మెంబర్ విష్ణు బొప్పన మాట్లాడుతూ ప్రతియేటా వీబీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో టీవీ ఆర్టిస్టులతో పాటు డిజిటల్ రంగంలో పని చేస్తున్న వారిని సత్కరించుకోవడం, ప్రోత్సాహం అందించడం ఆనవాయితీగా వస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా 2025 టీవీ డైరెక్టరీని ఆవిష్కరించారు. ఎన్నో సంవత్సరాలుగా తమ సంస్థ ద్వారా ఎంతో మంది చిన్న పిల్లలకు ఆరోగ్య, విద్య అవసరాలకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతియేటా వివిధ విభాగాల ద్వారా సమాజానికి కృషి చేస్తున్న వారిని గుర్తించి అవార్డులు అందిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా డిజిటల్ మీడియాల్లో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులు నాగరాజు, రవి శంకర్, సుమన్, జాఫర్, ప్రభు, వీఎస్ఎన్.మూర్తి, స్వప్న, రోహిత్, అంజలి, వంశీకూరపాటి, నిరుపమ, నిఖిల్, విజయేంద్ర సింహ, గీతాంజలి, డాక్టర్ నాగేశ్వర్ రావు పూజారి, రమేష్ చందు, బ్రదర్‌షఫి, క్రాంతి, జాస్మిన్, తేజస్వి, కునపరెడ్డి అనిల్ తదితరులకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత కే.ఎస్.రామారావు, ఎస్ఆర్ఆర్ విజయగణపతి తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే రాములోరి కళ్యాణ తలంబ్రాలు

కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.వెంకటేష్,ఆర్టీసీ అధికారులు

చార్మినార్,మార్చి 27 ప్రభాతవార్త : తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటివద్దకే రాములోరి తలంబ్రాలు కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని చార్మినార్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంఛార్జి కె.వెంకటేష్ పిలుపు నిచ్చారు.ఏప్రిల్ నెల 6వ తేదీన భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణానికి వెళ్లలేని భక్తులకు ఇంటివద్దకే రాములోరి తలంబ్రాలను అందజేసేందుకు టిజిఎస్ ఆర్టీసీ లాజిస్టిక్ సౌజన్యంతో ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు.ఫలక్‌నుమా డిపో ఆధ్వర్యంలో 151 రూపాయలు చెల్లించి దేవాలయాలు వద్ద,ఎంజిబిఎస్‌లోని కార్గో,పార్సిల్ కౌంటర్ల లో భక్తులు బుకింగ్ చేసుకోవచ్చునని ఆయన తెలియజేశారు.సాయిబాబా దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ సీతారాముల కళ్యాణ తలంబ్రాల పోస్టర్,తలంబ్రాలు అడ్వాన్స్ బుకింగ్ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,కమిటి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,ఫలక్‌నుమా డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ జి.సతీష్ కుమార్,అధికారి సాయికృష్ణతో పాటు భక్తులు పాల్గొన్నారు.

నైపుణ్యత వెలికితీయడానికి కళారంగం ఎంతో దోహదం : ప్రిన్సిపాల్ శేఖర్

బాగ్‌లింగంపల్లి డాక్టర్ అంబేద్కర్ కళాశాలలో 'ప్రొడెక్షన్ ఓరియెంటెడ్ థియేటర్ యాక్టింగ్ శిక్షణ శిబిరం' నిర్వహించిన దృశ్యం

చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విద్యాసంస్థలు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, కళ కిరణాలు కర్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'ప్రొడెక్షన్ ఓరియెంటెడ్ థియేటర్ యాక్టింగ్ శిక్షణ శిబిరం' కార్యక్రమం జరిగింది. మార్చి 10వ తేదీ నుంచి ప్రారంభమైన ఏప్రిల్ వరకు ఈ శిబిరం కొనసాగుతుంది. ఈ శిబిరంలో 20 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. ఈ శిబిరానికి కన్వీనర్‌గా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మట్ట శేఖర్, కోకన్వీర్‌గా కల్చరల్ కోఆర్డినేటర్ సుంకరి నవీన్, మాస్టర్ ట్రైనర్‌గా బిర్రు కిరణ్ శిక్షణ అందిస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థుల్లో ప్రత్యేకమైన టాలెంట్‌ను వెతికితీయడానికి కళారంగం ఎంతో దోహదం చేస్తాయని మట్ట శేఖర్ అన్నారు. ఈ శిబిరంలో ఎలా యాక్టింగ్ చేయాలో ఒక మంచి డ్రామా రూపంలో చూపించే ప్రయత్నం చేశారు.

ధోభిఘాట్ బస్తి వాసులకు మంచినీటి సమస్య పరిష్కారం

-కార్పొరేటర్ పావనీ వినయకుమార్

కార్యక్రమంలో పాల్గొన్న గాంధీనగర్ కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్ లోని దోబి ఘాట్ బస్తీలో గత పదిహేను ఏళ్ళ క్రితం తీసివేసిన మంచినీటి పబ్లిక్ నల్లా కనెక్షన్ ను, బస్తి వాసులు విజ్ఞప్తి మేరకు,వాటర్ వర్క్స్ అధికారులతో చర్చించి నల్లా కనెక్షన్ ను పునరుద్ధరించడం జరిగిందని స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ వివరించారు. నూతన మంచినీటి సరఫరా కొరకు పబ్లిక్ నల్లాను ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ దృష్టికి స్థానికులు తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ధోభి ఘాట్ బస్తి వాసులు గురువారం ..కార్పొరేటర్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకొని బస్తి వాసులకు కార్పొరేటర్ పబ్లిక్ నల్లా ఏర్పాటు చేయించడం అభినందనీయం అని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, ఓబీసీ మోర్చ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేష్, సాయి కుమార్,ఆనంద్ రావు, బస్తి వాసులు మల్లికార్జున్,రమేష్,నాగరాజు,పూజిత,శోభ,సురేష్,వరమ్మా,సంజీవ ,లక్షి మ్మ, తదితరులు పాల్గొన్నారు.

హార్ ఆర్ట్ గ్యాలరీ" డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన

చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: హార్ ఆర్ట్ గ్యాలరీ" డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలోని దాశరథి థియేటర్‌లో ప్రముఖ హస్త కళా కారిణి, హస్త కళా శిరోమణి పి.కమలా ప్రసాదరావు స్రష్టించిన,సహస్రాధిక అద్భుత కళా ఖండాలకు నెలవైన "హార్ ఆర్ట్ గాలరీ" పై నిర్మించిన డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శనను శుక్రవారం సాయంత్రం ఐలమ్మ ఆర్ట్ గాలరి హాలు లో ప్రదర్శింపబడునని గ్యాలరీ చైర్మన్(పిఆర్), సంస్కృతిరత్న డా.కె.ధర్మారావు, దాశరథి థియేటర్ ముఖ్యులు బి.డి.ఎల్ సత్యనారాయణ వివరించారు. మహిళల కృషికి,మహిళాభ్యుదయానికి మహిళా స్ఫూర్తి కి ఆలవాలంగా పేరొందిన ఈగాలరి విశిష్ట తను, ప్రపంచవ్యాప్తగా పేరు గాంచిన ఈ ఆర్ట్ గ్యాలరీ విశేషాలను తెలియజేసే ఈ డాక్యుమెంట్‌రీ చిత్రానికి ప్రముఖ సినీ దర్శకులు రేలంగి నరసింహారావు దర్శకత్వ పర్యవేక్షణ గౌతమ్ చిత్రీకరణ, యం.వి.ఆర్. యస్ యస్. మూర్తి దర్శకత్వం వహించిన చిత్రానికి , స్క్రీన్ ప్లే ఎడిటింగ్, నిర్మాత సంస్కృతిరత్న, కె.ధర్మారావు వ్యవహరించారని తెలిపారు.

బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో ప్రార్థనలు చేస్తున్న మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

రాష్ట్ర అసెంబ్లీ సభను చూసేందుకు వచ్చిన జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు అనంతరం బయట పోటోలు దిగిన దృశ్యం

2న ఢిల్లీలో జరిగే బిసిల మహాధర్నాను విజయవంతం చేయాలి

-బిసి సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్

ఛలోఢిల్లీ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నరేందర్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్,రామకృష్ణ, సాంబశివగౌడ్ తదితరులు

హైదరాబాద్, మార్చి 27,ప్రభాతవార్తం ఏప్రిల్2న జంతర్ మంతర్ ఢిల్లీలో జరిగే బీసీల మహా ధర్నా కార్యక్రమంలో బీసీలందరు స్వచ్ఛందంగా పాల్గొనాలని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చలో ఢీల్లీ పోస్టర్ ఆవిష్కరించి అనంతరం నరేందర్‌గౌడ్ ప్రసంగించారు. దేశవ్యాప్తంగా జరగబోయే జనాభా లెక్కల్లో సమగ్ర కులగణనతో నిర్వహిచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య ఉద్యోగ, స్థానిక రంగాలలో బిసిలకు 42 రిజర్వేషన్లు తీర్మానం చేసిన బిల్లును పార్లమెంటులో ఆమోదించి 9వ షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీలకు దేశవ్యాప్తంగా విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థలలో, రాజకీయ, రంగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని రాహుల్‌గాంధీ ఆధ్వర్యంలో జరిగే ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రం నుంచి అన్ని బీసీ సంఘాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నాయకులు ఓరుగంటి వెంకటశం గౌడ్,సరికొండ రామ కృష్ణం రాజు, దేశగౌని సాంబశివ గౌడ్, అల్లం పల్లి రామకోటి ముదిరాజ్, శివకుమార్, బిమాగౌని సౌజన్య,బెక్కం వెంకట్, ఆనంతుల రామ్మూర్తి గౌడ్, ఎర్ర శ్రీహరి, గిరగాని భిక్షపతి గౌడ్, మల్లేష్ యాదవ్, కొండ పల్లి రజిత, పులియగారి సరితా ,పెంట అజయ్ పటేల్ ,పర్వతగిరి విజయ్ కుమార్,శివకుమార్ తెలంగాణ ఉద్యమకారులు, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : బానుక నర్మధ

4వ వార్డు గాంధీ హట్స్‌లో సమస్యలు తెలుసుకుంటున్న బోర్డు మెంబర్ బానుక నర్మధ

కంటోన్మెంట్,మార్చి 27 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్ తెలిపారు. గురువారం 4వ వార్డు జెబిఎస్ సమీపంలోని గాంధీ హట్స్‌లో ఆమె పర్యటించి ప్రజా సమస్యలు డిగి తెలుసుకున్నారు. రోడ్లు,డ్రైనేజీ, మంచినీటి వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని స్థానికులు ఆమె దృష్టికి తెచ్చారు. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సహాయ సహాయ సహకారాలతో అయా బస్తీలలో నెలకొన్న సమస్యలను బోర్డు సిఈఓ దృష్టికి తెచ్చి పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకురాలు బస్తీ అధ్యక్షురాలు సురేఖ, బిజెపి వార్డు అధ్యక్షుడు సచిన్, నాయకులు టోపీ శంకర్, విజయానంద్, నాగభూషణ్ రెడ్డి, రాజ్ మల్లేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి గుండగౌని మైసయ్యగౌడ్

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న బిజెపి యువనేత కోవా రాహుల్

చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: అనునిత్యం పేద ప్రజల కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి గుండగౌని మైసయ్యగౌడ్ అని వక్తలు కీర్తించారు. బిజెపి సీనియర్ నేత కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి ప్రముఖ సంఘసేవకులు గుండగౌని మైసయ్యగౌడ్ 26వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. బిజెపి మహాంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగౌని భరత్‌గౌడ్ తండ్రి అయిన మైసయ్యగౌడ్ నల్లగొండ జిల్లా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా బిజెవైఎం యువనేత కోవా రాహుల్ హాజరై ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. గుండగౌని మైసయ్యగౌడ్ ఆర్ఎస్ఎస్, జనసంఘ్‌లలో ఎమర్జెన్సీ సమయంలో జైలు శిక్ష అనుభవించారని, నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా, బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా రెండుసార్లు ప్రజాసేవకు అంకితమైనారన్నారు. బిజెపి పార్టీ, పేదల ప్రజల సంక్షేమం కోసం తన ప్రాణాలను త్యాగం చేశారనానరు. బిజెపి మహాంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగౌని భరత్‌గౌడ్ తన తండ్రి మైసయ్యగౌడ్ గురించి భావోద్వేగంతో మాట్లాడుతూ తన తండ్రిపై రెండుసార్లు ఐఎస్ఐ ఉగ్రవాదులు దాడి చేశారనని, ఎస్ఎఫ్ఐ కూడా కత్తితో దాడులకు పాల్పడడం జరిగిందన్నారు. తన తండ్రి అనునిత్యం ప్రజలకు సేవ చేయడం, ఎప్పుడూ ప్రాణాలకు భయపడలేదన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి, బిజెపి పార్టీ బలోపేతం కోసం ఆయన ఎల్లప్పుడు కష్టపడ్డారన్నారు. నల్లగొండ జిల్లాలో నీటి కోసం, ఫ్లోరోసిస్ సమస్యలకు వ్యతిరేకంగా పాదయాత్రలను చేశారన్నారు. భారతమాత గర్వించదగ్గ ఆయన కుమారుడిగా జన్మించడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిక్‌మెట్ బిజెపి అధ్యక్షుడు పాశం సాయికృష్ణ యాదవ్, బిజెపి నేతలు ఉపేందర్, వెంకటేశ్ పాల్గొన్నారు.

తాళ్ళపాక అన్నమాచార్య వర్ధంతి

చిక్కడపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: తాళ్ళపాక అన్నమాచార్య వర్ధంతిని పురస్కరించుకుని శ్రీ సాయశృతి మ్యూజిక్ అకాడమి అధ్వర్యంలో అన్నమయ్య సంకీర్తన గాన కార్యక్రమం జరిగింది. ప్రముఖ సంగీత విద్వాంసుడు టీవీ, ఆలిండియా రేడియో కళాకారుడు గౌరీభట్ల లక్ష్మణామూర్తి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణ పొందిన విద్యార్థులతో సామూహిక సంకీర్తనార్చన అద్భుతంగా సాగింది. వర్ధమాన గాయనీమణులు నందిని, యామినిల సహకారంతో అకాడమీకి చెందిన సుమారు 50 మందికి పైగా విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. అలాగే టీటీడీ ఆస్థాన విద్వాంసుడు. దివంగత గరిమెళ్ల బాలకృష్ణప్రసాద్ స్వరపర్చిన అన్నమయ్య కీర్తనల గానంతో గరిమెళ్లకు నివాళులు అర్పించారు. హరిహర కళా క్షేత్రం సౌజన్యంతో నిర్వహిస్తున్న ఈ వేడుకల్లో సంగీతాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ గౌరీభట్ల వసుధామూర్తి పాల్గొన్నారు.

ఆస్తి పన్ను వసూల్‌పై అధికారులకు పలు సూచనలు చేస్తున్న రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవి కుమార్

నేడు శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

షాద్‌నగర్, మార్చి 27, ప్రభాతవార్త: హిందువాహిని ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీరామనవమి శోభాయాత్ర పోస్టర్‌ను నేడు ఉదయం 9గంటలకు శివమారుతిదేవాలయంలో ఆవిష్క రించనున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షుడు హరిభూషన్ తెలిపారు. ఈ కార్య క్రమానికి నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయనకోరారు.

రాజీవ్ యువ వికాస్ గడువు పొడిగించాలి

జిల్లేడు చౌదరిగూడ, మార్చి 27, ప్రభాతవార్త: తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగయువతకు ఉపాధికల్పన కోసం అమలుపరుస్తున్న రాజీవ్ యువ వికాస్ గడువు పొడిగించాలని ధర్మ సమాజ్‌పార్టీ మండల అధ్యక్షుడు గిరి గురువారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఏప్రిల్ 5వ తేదివరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువుపెట్టిందని అన్నారు. దరఖాస్తు చేసుక

మాట్లాడుతున్న సిఐ కోండ్ర శ్రీనివాస్

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

హుస్నాబాద్ రూరల్, మార్చి 28,ప్రభాతవార్త : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సిఐ కోండ్ర శ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులకు షీటీమ్ ఆధ్వర్యంలో చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐ మాట్లాడుతూ అమ్మాయిలు ఆకతాయిల అల్లర్లు, పొగడ్తలకు పడిపోయి మోసపోవద్దన్నారు. విద్యార్థులు ఎలాంటి అవసరాలు వచ్చినా లోన్ యాప్స్ ద్వారా లోన్లు తీసుకోవద్దని, బెట్టింగులు, మద్యపానం, ధూమపానం, గంజాయిలాంటి వ్యసనాలకు లోనుకావద్దన్నారు. విద్యార్థులను సరైనదారిలో నడిపించాల్సిన బాధ్యత తల్లితండ్రులతోపాటు అధ్యాపకులకే ఉందరు. ఎవరూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని, నిబంధనలు ఉల్లగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు మహిళలను ఉద్దేశపూర్వకంగా వెంబడించిన ఇబ్బందులకు గురి చేసినా 100,8712667434 నంబర్లకు సంప్రదించి పోలీసుల సహకారం పొందాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్‌రెడ్డి, షీటీమ్ బృందం సదయ్య, ప్రశాంతి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఆర్‌సి మండల అధ్యక్షుడిగా కిషోర్

నియామకపత్రం అందుకుంటున్న ఆరె కిషోర్

కోహెడ, మార్చి 28, ప్రభాతవార్త : నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ (ఎన్‌జివో) మండల అధ్యక్షుడిగా సముద్రాల గ్రామానికి చెందిన ఆరె కిషోర్‌ను నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోట భూశంకరాచారి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పట్టణంలో ఆయనకు సంఘం నియాపకపత్రాన్ని అందజేశారు.

హుస్నాబాద్ టౌన్‌లో...

హుస్నాబాద్‌లో గురువారం నేషనల్ హ్యూమన్‌రైట్స్ కమిషన్(ఎన్‌జివో) చైర్మన్ అయిలేని శ్రీనివాస్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు నక్క గంగారాం ఆదేశాల మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు భూశంకరాచారి ఆధ్వర్యంలో సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘం నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. నూతన జిల్లా కార్యదర్శిగా గద్దల రమేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా జాల శ్రీనివాస్, లీగల్ అడ్వయిజర్‌గా జగత్‌పాల్, జిల్లా ఉపాధ్యక్షులుగా పోలోజు రాజేందర్, నియోజకవర్గ అధ్యక్షులుగా నవీన్, కన్వీనర్‌గా సంపత్, కోకన్వీనర్‌గా బొమ్మగాని హరిబాబులను నియమించి వారికి నియామక పత్రాలను అందజుశారు.

కంపోస్ట్ ఎరువుల తయారీపై యాక్షన్ ప్లాన్

కంపోస్టు ఎరువుల షెడ్డును పరిశీలిస్తున్న అధికారి హేమలత

హుస్నాబాద్ టౌన్, మార్చి 28, ప్రభాతవార్త : పట్టణంలో కంపోస్ట్ డెవలప్‌మెంట్ కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేస్తున్నట్లు కంపోస్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ హేమలత అన్నారు. గురువారం పట్టణంలో మున్సిపల్, వార్డు ఆఫీసర్లు, మెప్మ రిసోర్స్ పర్సన్‌లకు చెత్త విభజనతోపాటు కంపోస్టు ఎరువుల తయారీ విధానం గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ ఇంట్లోనే కంపోస్టు ఎరువును తయారు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అనంతరం డిఆర్సిసి ద్వారా ఏర్పాటు చేసిన కంపోస్టు ఎరువుల షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, మేనేజరు సంపత్, ఆర్ఐ కనుకయ్య, పర్యావరణ అధికారి రవికుమార్, సివో రాజు, తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ ఫ్రీ కోచింగ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మాట్లాడుతున్న ఆదిత్య

హుస్నాబాద్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్ష రాసే విద్యార్థుల కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఎబివిపి) ఆధ్వర్యంలో ఉచితకోచింగ్ సెంటర్‌ను ఏప్రిల్ 15వ తేదీ నుండి ప్రారంభించనున్నట్లు సంఘం జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలనే ఆలోచన ఉన్నా శిక్షణ లేక అవకాశాలు లభించడం లేదని, అలాంటి విద్యార్థుల కోసం ఉచితంగా కోచింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు రాకేష్, రాజేష్, రాజు, రాహుల్, చరణ్, సంతోష్, అంజి, శివ, మనోష్, తదితరులు పాల్గొన్నారు.

బిఎస్‌పి పట్టణ అధ్యక్షుడిగా సాంబరాజు

హుస్నాబాద్ రూరల్, మార్చి 28, ప్రభాతవార్త : బిఎస్‌పి హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడిగా గొర్ల సాంబరాజు, ఉపాధ్యక్షులుగా కాశబోయిన మహేందర్‌లను నియమిస్తూ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకన్న ఉత్తర్వులు జారీ చేశారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఇరువురికి నియామక పత్రాలను పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం, నాయకులు శంకర్, సుధాకర్, బాబు, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రాన్ని అందిస్తున్న దృశ్యం

కొనసాగుతున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు

-శ్రీవారికి టిటిడి శేష వస్త్రసాల సమర్పణ
-భక్తుల కోలాహలం మధ్య స్వామివారికి అభిషేక పూజలు
-చిన్నశేష, హంస వాహనాలపై ఊరేగిన శ్రీనివాసుడు

కొడంగల్, మార్చి 27, ప్రభాతవార్త:

రెండవ తిరుపతిగా పేరుగాంచిన కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు భక్తుల గోవిందనామస్మరణల మధ్య అంగరంగవైభవంగా కొనసాగుతున్నాయి. తిరుమలతిరుపతి దేవస్థానానికి అనుసంధానంగాకొనసాగుతున్నకొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తిరుపతి తరహాలో 10రోజులపాటు బ్రహ్మోత్సవాలు అత్యంతవైభవంగా కొనసాగనున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తీసుకువచ్చిన శేష వస్త్రాన్ని స్వామివారికి సమర్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు బాలాజీ పర్యవేక్షణలో తిరుమల దేవస్థానంకు చెందిన అర్చకబృందం ఆధ్వర్యంలో గురువారం ఆలయంలో వేకువ జామున సుప్రభాతసేవతో మొదలుకొని స్వామి వారికి విశేష అలంకరణలతో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి శ్రీదేవి, భూదేవి సతీసమేతంగా అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయంవేళల్లో ప్రత్యేకంగా అలంకరించిన చిన్నశేష వాహనంపై బాలాజీమాడ వీధుల్లో స్వామివారు ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అలాగే రాత్రివేళల్లో హంసవాహనంపై స్వామివారు జాతరస్థలం వరకు ఊరేగించారు. ఈ సందర్భంగా రాత్రివేళల్లో వరాహస్వామి ఆలయం సమీపంలో నిర్వహించిన ఉయ్యాలసేవకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి ఉయ్యాల సేవలో నెల్లూరుకుచెందిన నాదస్వర బృందం నిర్వహించిన గానకచేరి భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది. అలాగే స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్న బాలాజీ పాడుతాతీయగా కార్యక్రమంలో ప్రతిరోజు కొడంగల్ పరిసర గ్రామాలతోపాటు తాండూర్‌కు చెందిన వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో చిన్నారుల భక్తిగీతాలు, నృత్యాలు అబ్బుర పరుస్తున్నాయి. అంగరంగ వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలకు తరలి వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ధర్మ కర్తలు అన్ని ఏర్పాట్లుచేశారు. బ్రహ్మోత్సవాల్లో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ సందర్భంగా ఆలయప్రాంగణం భక్తులతో కిటకిటలా డుతూ గోవింద నామస్మరణలతో మారుమ్రోగు తుంది. బ్రహ్మోత్సవాల్లో ఆలయధర్మకర్తలు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

టిటిడివారి శేషవస్త్రం సమర్పణ...

వికారాబాద్‌జిల్లా పేదల తిరుపతిగా ప్రసిద్ధిచెందిన కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా టిటిడి తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. గత 54సంవత్సరాల నుంచి అనాదిగా వస్తున్న శేషవస్త్ర సమర్పణ తిరుమల వేంకటేశ్వరస్వామి కొడంగల్ వచ్చినట్లు ఇక్కడభక్తుల నమ్మకం. దేవాలయ ధర్మ కర్తలు టిటిడిబృందానికి స్వాగతం పలికారు. టిటిడి ఈఓ తరపున డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ లోకనాథం ఆలయప్రదక్షిణచేసి శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామివారికి, ఉత్సవమూర్తులకు శేషవస్త్రం (మెయిల్స్ కెల్సత్)సమర్పించారు. దేవాలయ అర్చకులు టిటిడి అధికారులకు వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.


చిన్న శేషవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిస్తున్న శ్రీవారు

సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేసిన వంటేరు

గజ్వేల్ టౌన్, మార్చి 27 (ప్రభాతవార్త): ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు అండగా నిలుస్తుందని బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం క్యాంపుకార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 44 మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరులో గరిష్ట మొత్తాన్ని ఇచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కోతలు విధించి తక్కువ డబ్బులు మంజూరు చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి సిఎంఆర్ఎఫ్ నిధులను పెంచి లబ్దిదారులను ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, నూనె కుమార్‌యాదవ్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు గుంటుకు రాజు, బొగ్గుల చందు, మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్‌గుప్త, స్వామి, బాపురెడ్డి, నాయకులు అహ్మద్, బాల కిషన్, హనుమంతరెడ్డి, అశోక్, లక్ష్మణరావు, రజనీకాంత్ పాల్గొన్నారు.

నేత్రాల సేకరణ

సిద్దిపేట అర్బన్, మార్చి 27,ప్రభాతవార్త : అలయన్స్ క్లబ్ సిద్దిపేట జిల్లా జోన్ చైర్మన్ మద్ది మల్లేశం సతీమణి అన్నపూర్ణ(70) అనారోగ్యంతో మృతి చెందింది. కుటుంబ సభ్యుల సహకారంతో సలహాతో నేత్రాలు సేకరించి ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి హైదారాబాద్‌కు పంపించారు. నేత్రాలు మరో ఇద్దరి జీవితాలకు వెలుగు ఇవ్వడం జరుగుతుందని క్లబ్ నాయకులు తెలిపారు. నేత్రాలు దానం చేసిన కుటుంబీకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అలయన్స్ ఇంటర్నేషనల్ కమిటి చైర్మన్ ఆత్మరాములు, ఫాస్ట్ గవర్నర్ అంతయ్య పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ పేరుతో దోపిడీని ఆపాలి

-బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్


మాట్లాడుతున్న మనోహర్‌యాదవ్

గజ్వేల్, మార్చి 27 (ప్రభాతవార్త): మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్‌తో ఇబ్బందులకు గురిచేస్తుందని బిజెపి పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్‌యాదవ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎల్ఆర్ఎస్ పేరుమీద రూ.వెయ్యి చెల్లించిన వారి ఫ్లాట్ల వద్దకు ఆరు నెలల నుండి రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖ వారు ఫోటో తీసి రిపోర్ట్ తయారుచేసి నేడు పంచాయతీ కార్యదర్శులతో ఒక్కో వ్యక్తి నుండి ఎల్ఆర్ఎస్ పేరుమీద రూ.10వేల నుండి రూ.20వేల వరకు దండుకుంటున్నారని ఆరోపించారు. గజ్వేల్‌లో ఇంటి అనుమతి తీసుకున్న సమయంలో ఎల్ఆర్ఎస్ రెగ్యులేషన్ పేరుమీద లక్షల రూపాయలను ప్రభుత్వం దోచుకున్నా కుటుంబాలకు మళ్లీ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని అధికారులు వేధించడం ఇదేనా ప్రజా ప్రభుత్వం అని మండిపడ్డారు. ఎల్ఆర్ఎస్ పేరు మీద దోచుకోవడం ఆపాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కుడిక్యాల రాములు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చెప్యాల వెంకటిరెడ్డి, సీనియర్ నాయకులు మాడ్గురి నర్సింహా, నాయిని సందీప్‌కుమార్, మైస విజయ్, సంగెపు కరుణాకర్, అనిల్, విజయ్‌బాబు, నవీన్, రాజేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

షాబాద్, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా పోలీసులు సిపికి గౌరవ వందనంచేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు.

గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిని పరిశీలిస్తున్న కాయకల్ప బృందం సభ్యులు

ప్రభుత్వాసుపత్రిని పరిశీలించిన కాయకల్ప బృందం

గజ్వేల్, మార్చి 27 (ప్రభాతవార్త): పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని గురువారం హైద్రాబాద్ గోల్కొండ ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాయకల్ప బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులకు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం కాయకల్ప బృందం సభ్యులు డాక్టర్ శ్రీనివాస్, పద్మావతి, విజేత, ఫాతిమ, మేరీ సుష్మిత, మనోజ్‌లు ఆసుపత్రిలోని వివిధ వార్డులను, ఆంపరేషన్ థియేటర్, లేబర్ రూమ్, స్వచ్ఛత నిర్వహణ, వేస్ట్ మేనేజ్మెంట్ తదితర అంశాలలో ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించి గ్రేడింగ్ చేశారు. నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జయశ్రీ, ఆర్ఎంవో డాక్టర్ రాము, డ్యూటీ డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ ప్రతిమ, శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, స్వరూపరాణి, శ్రీనివాస్, ఇన్వెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ మెహరాజ్, కాయకల్ప బృందం సభ్యులు పాల్గొన్నారు.

పెద్దమ్మ, పెద్దిరాజుల దీవెనలు ప్రజలపై ఉండాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్


పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దృశ్యం

చిన్నకోడూరు, మార్చి 27,ప్రభాతవార్త: మండల పరిధిలోని కొండగలకుంట బిక్కబండ, కమ్మర్పపల్లి గ్రామంలో శ్రీపెద్దమ్మ తల్లి పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో గురువారం సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి అశీస్సులు అందరిపై ఉండాలన్నారు. జిల్లా ప్రజలకు ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్కి సంతోష్‌కుమార్, తోడుపునూరి వెంకటేశం, గుండ్ల జనార్ధన్, బోగి శ్రీనివాస్, బొడ్డు సునీల్, రామచంద్రం, యాదగిరి, రాజు, రంజిత్, సంపత్, రామచంద్రం, ప్రశాంత్, రోహిత్, రఘు, వేణు, యాదగిరి, లక్ష్మణ్, సంతోష్, ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

జిల్లేడు చౌదరిగూడ, మార్చి 27, ప్రభాతవార్త:

ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయడం సరికాదని మాజీసర్పంచ్ కమ్మరి భూపాలచారి అన్నారు. గురువారం మాజీసర్పంచ్‌ల సమస్యలసాధన కోసం వెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15నెలలు గడుస్తున్నా సర్పంచ్‌లకు రావాల్సిన బిల్లులు చెల్లించడంలేదని అన్నారు. ప్రభుత్వం స్పందించి సర్పంచ్‌ల బిల్లులు చెల్లించాలని అన్నారు.

పదోతరగతి పరీక్షలో నిబంధనలకు పాతర

-నిబంధనలకు వ్యతిరేకంగా సిసి నియామకం, తొలగింపు
-ఆలస్యంగా గణితం పార్టు బి పేపర్ పంపిణీ
-నష్టపోయామని కన్నీరుపెట్టుకున్న విద్యార్థినులు

ఆమనగల్లు, మార్చి 27, ప్రభాతవార్త:

ఆమనగల్లు మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నతపాఠశాల 10వ తరగతి వార్షిక పరీక్షాకేంద్రం వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. ప్రభుత్వ నిబంధనలకు పాతరవేస్తూ ఇష్టానుసారంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆ కేంద్రంపై ఆరోపణలు వస్తున్నాయి. సజావుగా పరీక్షలు సాగవలసి ఉండగా రోజుకో ఆరోపణ ఎదురవుతుండడం విద్యార్థులు, తల్లిదండ్రులలో ఆందోళనలు రేకెత్తిస్తున్నాయి. పరీక్షల ప్రారంభంలోనే సిసి (సెంటర్ క్లర్క్) నియామకం, తొలగించడం రచ్చ అయ్యి అది సద్దుమణుగుతున్న తరుణంలోనే అదేకేంద్రంలో మరో అంశం విద్యార్థుల పరీక్షాసమయాన్ని పాటించకపోవడం మరో వివాదంగా మారింది. దీంతో వివాదాస్పదకేంద్రంగా ముద్రపడి విద్యార్థులలో ఆందోళనలు రేకెత్తిస్తున్నది. పదవతరగతి పరీక్షల కేంద్రానికి సొంతజిల్లా ఉద్యోగులతోనే సిబ్బంది నియామకాన్ని చేపట్టవలసి ఉంటుంది. అయితే అధికారుల అత్యుత్సాహంతో సిఎస్ ఇతరజిల్లా నుండి తనకు అనువైనవ్యక్తిని సిసిగా నియమించుకుని వివాదాలకుతెరలేపారు. విషయం పరీక్షలతొలిరోజే బయటకు పొక్కడంతో వెంటనే ఆసిసిని విధులనుండి తొలగించిన విషయం అందరికీ తెలిసిందే. దీంతో సద్దుమణిగిందని అనుకుంటున్న తరుణంలో మార్చి 26న జరిగిన గణితశాస్త్రం పరీక్షలో కేంద్రంలోని గది నెంబర్2లో ఇన్విజిలేటర్ పరీక్ష సమయాన్ని పాటించకపోవడం మరోవివాదానికి తెరలేపింది. మొత్తం మూడు గంటల పరీక్షాసమయంలో 2:30గంటలు పార్టు ఏ, (మొదటిభాగం) పార్టు బి (ద్వితీయభాగం) 30నిమిషాల సమయాన్ని కేటాయిస్తే విద్యార్థులకు పరీక్షల నిర్వాహకులు పేపర్లు అందించవలసి ఉంటుంది. కానీ కేంద్రంలోని పరీక్షగది నెం2లో దీనికిభిన్నంగా గణితశాస్త్రం పార్టు బి పంపిణీ జరిగిందని అందులోని విద్యార్థులు ఆవేదన వ్యక్తంచేశారు. 12గంటలకు ఇవ్వవలసిన పార్టుబి పేపరును దాదాపుగా 12:15గం.ని ఇచ్చినట్లు ఆకేంద్రంలోని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. దీంతో 12:30గం.నిమిషాలకే పేపర్ తీసుకోవడంతో కేవలం 15నిమిషాలు మాత్రమే పార్టుబి చేశామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. సమయంకొరతతో పేపరును సరిగా రాయలేకపోయామని ఆందోళనచెందారు. పరీక్షాకేంద్రం నుండి బయటకు విచ్చేసిన విద్యార్థులు వెంటనే జరిగినవిషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకుపోయి ఆవేదన, ఆందోళన వ్యక్తంచేశారు. వెంటనే తల్లిదండ్రులు పరీక్షాకేంద్రం సిఎస్‌ను, స్థానిక ఎంఈఓ పాండును కలిసి న్యాయం చేయాలని ఫిర్యాదుచేశారు. అలాగే డిఈఓకు ఫోన్‌లోఫిర్యాదుచేస్తూ సమస్యను వివరించారు. కాగా ఒకేపరీక్షాకేంద్రంలో వరుసగా రెండుఘటనలు వివాదాస్పదం కావడం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

ఆస్తి పన్నులపై వన్‌టైమ్ సెటిల్‌మెంట్

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్‌గౌడ్

హుస్నాబాద్ టౌన్/హుస్నాబాద్ రూరల్, మార్చి 28,ప్రభాతవార్త : పట్టణంలో ప్రజలు ఇంటి బిల్లులు, ఆస్తి పన్నులు చెల్లించుకునేందుకు ప్రభుత్వం వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ప్రకటించిందని మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2024/25 ఆర్థిక సంవ్సరానికి ముందు ప్రజలు ఎన్ని బకాయిలు ఉన్నా ఈ నెలలోనే చెల్లించినట్లయితే 90 శాతం రాయితీ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ అవకాశాన్ని పన్నులు చెల్లించని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తలంబ్రాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

తలాంబ్రాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ డిఎం తదితరులు

సిద్దిపేట అర్బన్, మార్చి 27, ప్రభాతవార్త : ఆర్టీసిలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామని డిపో మేనేజన్ టి.రఘు తెలిపారు. సిద్దిపేట డిపో నూతన మేనేజన్‌గా బదిలీపై వచ్చి ఇటీవల బాధ్యతలు చేపట్టిన గురువారం డిపోలో ఏర్పాటచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 30 ఏళ్లగా ఆర్టీసిలో వివిధ డిపోలలో మేనేజర్‌గా పని చేసినట్లు తెలిపారు. సిద్దిపేట, దుబ్బాక డిపోలలో 500 మంది ఉద్యోగులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. సమిష్టి కృషితో రెండు డిపోలను లాభాల బాటలో తీసుకెళ్తామన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా ఆర్టీసి కార్గో సేవల ద్వారా భద్రాది సీతారామచంద్రస్వామి కళ్యాణ తలంబ్రాలను ఇంటి వద్దకు పంపించడం జరుగుతుందన్నారు. రూ.151 చెల్లిస్తే ఆర్టీసి కార్గో ద్వారా ఇంటి వద్దకే సిబ్బంది స్వామి వారి తలంబ్రాలు పంపిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా తలాంబ్రాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్టీసి సిబ్బంది బాలకృష్ణగౌడ్, మౌలానా, రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే దేశం ఒకే ఎన్నిక
ప్రజాస్వామ్య అభివృద్ధికి సంకేతం : శంకర్‌ముదిరాజ్

వర్క్‌షాపులో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షులు శంకర్ ముదిరాజ్

సిద్దిపేట అర్బన్, మార్చి 27, ప్రభాతవార్త: ఒకే దేశం ఒకే ఎన్నిక భారత ప్రజాస్వామ్య అభివృద్ధికి సంకేతమని బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఒకే దేశం, ఒకే ఎన్నికపై జిల్లా కన్వీనర్ నలగామ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒకే ఎలక్షన్ ఒకే దేశంతోనే ఆర్థికంగా లాభాలు ఉన్నాయన్నారు. ఒకేసారి లోక్‌సభ, శాసనసభ ఎన్నికలు జరపాలని వంద రోజుల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే అభివృద్ధి జరుగుతుందన్నారు. దేశ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని జమిలీ ఎన్నికలు నిర్వహించాలని ప్రధాని మోడీ సారథ్యంలో పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టారని తెలిపారు. జమిలి ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తోడుపునూరి వెంకటేశం, చింత సంతోష్‌కుమార్, గుండ్ల జనార్ధన్, మండల కన్వీనర్లు, కో-కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

కోనోకార్పస్ చెట్లను తొలిగించాలి


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిద్దిపేట అర్బన్, మార్చి 27, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ

పూసలపాడులో తెరుచుకోని పాఠశాల తలుపులు

9 గంటలు దాటినా తెరుచుకోని పాఠశాల

-ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులు, విద్యార్థులు

నాగల్‌గిద్ద, మార్చి 27, ప్రభాతవార్త: సమయ పాలన పాటించాలని, క్రమశిక్షణతో అభివృద్ధి సాధ్యమని చెప్పే ఉపాధ్యాయులు తాము మాత్రం ఇష్టారీతిగా విధులు నిర్వహిస్తామనేలా విధులు నిర్వహిస్తున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని పూసలపాడు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకపోతుండటంతో విద్యార్థుల్లో క్రమశిక్షణ లోపిస్తోందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఉదయం 8.50 గంటలకు ప్రారంభం కావాల్సిన పాఠశాల ఉదయం 9 గంటలు కావస్తున్నా పాఠశాల తలుపులు తెరుచుకోకపోవడంతో విద్యార్థులు ఉసూరుమంటూ ఇళ్లకు చేరుకుంటున్నారు. పాఠశాల తెరవలేదని తెలుసుకున్న పోషకులు ఉపాధ్యాయుల తీరుపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల విద్యాధికారి స్పందించి ఉపాధ్యాయులు సమయ పాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆధ్యాత్మికతతోనే మానవ జన్మకు మోక్షం : నిరంజన్ స్వామి



మావినెల్లిలో భక్తులకు ప్రవచనాలు చేస్తున్న నిరంజన్‌స్వామి

నాగల్‌గిద్ద, మార్చి 27, ప్రభాతవార్త: ఆధ్యాత్మికతతోనే మానవ జన్మకు మోక్షం కలుగుతుందని నిరంజన్‌స్వామి అన్నారు. మండల పరిధిలోని మావినెల్లిలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కర్ణాటకలోని బాల్కి ఆశ్రమ పీఠాధిపతి నిరంజన్‌స్వామి హాజరై మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో శివకుమార్ పాటిల్, గ్రామ భక్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల మాయలో పడొద్దు : ఎస్ఐ

సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ రాజేష్ నాయక్

మునిపల్లి, మార్చి 27, ప్రభాతవార్త: విద్యార్థులు సైబర్ నేరగాళ్ల మాయలో పడొద్దని ఎస్ఐ రాజేష్ నాయక్ సూచించారు. గురువారం మండల పరిధిలోని తెలంగాణ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ నాయక్ మాట్లాడుతూ గుర్తుతెలియని వారు పంపిన లింకులను ఓపెన్ చేయొద్దని, ఓఇపిలు చెప్పవద్దని, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్‌కార్డు వివరాలను ఇంకొకరితో పంచుకోకూడదన్నారు. సైబర్ నేరాలకు గురయితే వెంటనే 1930కి ఫోన్ చేసి చెప్పాలన్నారు.

సర్వే రెమ్యూనరేషన్ చెల్లించాలి : టిపిటిఎఫ్

సంగారెడ్డి టౌన్, మార్చి 27, ప్రభాతవార్త: గత సంవత్సరానికి సంబంధించిన 10వ తరగతి మూల్యాంకన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గురువారం సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయం ముందు టిపిటిఎఫ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోమశేఖర్ మాట్లాడుతూ నవంబరు మాసంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించి ఇంత వరకు ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ అందచేయకపోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. పక్షం రోజుల్లో సర్వే పూర్తవ్వాలని ఆదేశాల మేరకు సెలవులు, పండగలు మానుకుని సర్వే నిర్వహించారని గుర్తు చేశారు. 5 డిఏలు పెండింగ్‌లో పెట్టడం సమంజసంగాలేదన్నారు. జిపిఎఫ్ బకాయిలు గత ఏప్రిల్ నుంచి, టిఎస్‌జిఎల్ఐ బకాయిలు 223 సెప్టెంబరు నుంచి పెండింగ్‌లో ఉన్నాయని, బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, రాష్ట్ర మాజీ అధ్యక్షులు వై అశోక్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు సంజీవయ్య, నాసర్ పటేల్ విజయ్ భాస్కర్, జిల్లా కార్యదర్శులు అశోక్, శ్రీనివాస్‌చారి, జగన్నాతం, ఆయా మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్ సిద్దేశ్వర్, సంతోష్‌కుమార్, చంద్రమోహన్, జనార్దన్, శ్రీకాంత్, శ్రీకాంత్‌గౌడ్, గోపికృష్ణ, శివశంకర్, నర్సింలు, సురేస్ కుమార్, గోవర్ధన్, సాయిలు, వరప్రసాద్, సుదర్శన్‌గౌడ్, వసీం, నళిని, తన్వీర్‌ఫాతిమా, శ్రీనివాస్, ఆనందం,నర్సింలు, సాంబశివుడు, గంగరాజు, సామెల్, విఠల్, శేఖర్, ప్రకాష్, బోర్గి సంజీవ్, నాగేందర్ పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు : తహసీల్దార్

చిన్నశంకరంపేట, మార్చి 27,ప్రభాతవార్త: వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారి దాహార్తిని చలివేంద్రం తీరుస్తుందని తహసీల్దార్ మన్నన్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి

సామాజిక విజ్ఞాన కళాశాల అసోసియేట్ డీన్ విజయలక్ష్మి

జోగిపేట, మార్చి 27, ప్రభాతవార్త: రైతులు ఆధునిక పద్ధతులు పాటిస్తూ అధిక లాభాలు గడించాలని సామాజిక విజ్ఞాన కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.విజయలక్ష్మి అన్నారు. గురువారం కన్‌సాన్‌పల్లిలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ యూనివర్శిటీ, సామాజిక విజ్ఞాన కళాశాల కృషి అనుభవ కార్యక్రమ ముగింపు ప్రదర్శనకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు ఆధునిక వ్యవసాయంవైపు మళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ రాహుల్ విశ్వకర్మ మాట్లాడుతూ రైతులకు సామాజిక మరియు గృహ విజ్ఞానంలో మేలైన యాజమాన్య పద్ధతులు, ఈ యాసంగిలో పాటించాలిక్సిన మెళకువలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడి ప్రతినిధి డాక్టర్ కే.శ్వేత, ప్రెట్జీరాణి, డాక్టర్ సంధ్య, మాజీ సర్పంచు మాణిక్యరెడ్డి, ఏఇఓ మౌనిక, మాజీ ఎంపిటిసి బాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీన్ విజయలక్ష్మి

వికసిత్ భారత్ దిశగా యువత పయనించాలి

నర్సాపూర్, మార్చి 27, ప్రభాతవార్త : వికసిత్ భారత్ దిశగా యువత పయనించాలని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈ విద్యాసాగర్ వాలంటీర్లకు సూచించారు. గురువారం రెడ్డిపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకం నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని ఐదు రోజుల నుంచి కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దామోదర్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈ విద్యాసాగర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ప్రధాని ఆశయాలకు అనుగుణంగా 20 సంవత్సరాల తర్వాత భారతదేశం వికసిత్ భారత్ గా అవతరించడానికి యువత దోహదపడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం యువత సామాజిక మాధ్యమాలు ఇతరత్రా అలవాట్లతో కాలయాపన చేసుకుంటూ తమ బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని అన్నారు. ఈమెరకు యువత దురలవాట్లకు దూరంగా ఉండి శారీరక ఆరోగ్యాన్ని

మాట్లాడుతున్న ఓయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విద్యాసాగర్

పెంపొందించుకొని మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే భారతదేశం అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అంతేగాక యువత భావోద్వేగాలను సంతులనం చేసుకున్నప్పుడే సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం కలుగుతుందని అన్నారు. అలాగే యువత భారతజాతి సాంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించడానికి కృషి చేయాలని, యువత సరైన నైపుణ్యాభివృద్ధి కలిగి ఉన్నప్పుడే చక్కని ఉపాధి అవకాశాలు పొందగలుగుతారని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దామోదర్ లతో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సురేష్ కుమార్, అధ్యాపకులు రమేష్ శ్రీనివాస్ ఆరిఫ్ హేమంత్ వాలంటీర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎంఈవోపై డీఈవోకు ఫిర్యాదు చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ఎంఈవోపై డిఇవోకు ఫిర్యాదు

చిన్నశంకరంపేట, మార్చి 27,ప్రభాతవార్త: మండల విద్యాధికారి పుష్పవేణి పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఎస్టీయూ, తపస్ జిల్లా అధ్యక్షులు రాజగోపాల్, ఎల్లం ఆరోపించారు. గురువారం ఈ విషయమై మండల విద్యాధికారిపై జిల్లా విద్యాధికారికి రాధా కిషన్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గణిత పరీక్ష జరుగుతున్న సమయంలో ఎంఈవోకు ఎలాంటి విధులు కేటాయించకపోయినప్పటికి ఆమె ఆదర్శ పాఠశాల, మిర్జాపల్లిలోని జిల్లా ఉన్నత పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా వెళ్లి సిబ్బందిని ఇబ్బందులకు గురిచేశారన్నారు. విధులు కేటాయించకపోయినప్పటికి ఎంఈవో పరీక్ష కేంద్రానికి వెళ్లి విద్యార్థులు, అధికారుల సమయాన్ని వృధా చేసిన ఆమెపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. తపస్ జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మణ్ ఉన్నారు.

ఆర్‌వైవిని యువత వినియోగించుకోవాలి

-అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భరత్‌గౌడ్

పాపన్నపేట, మార్చి 27, ప్రభాతవార్త: అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని(ఆర్‌వైవి)ని జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలని మెదక్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు భరత్‌గౌడ్ సూచించారు. గురువారం భరత్‌గౌడ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్ఐవి పథకాన్ని అమలు చేయనుందని, అందుకు యువత ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. 1 లక్ష నుంచి 4 లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలను ప్రభుత్వం అందించనుందన్నారు. ఏప్రిల్ 5వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. 1 లక్ష లోపు రుణాలు పొందినవారికి 90 శాతం, 2 లక్షల రుణాలు పొందినవారికి 80 శాతం, 2 నుంచి 4లక్షల రుణాలు అందుకున్న వారికి 70 శాతం రాయితీ ఉంటుందన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

నర్సాపూర్ రూరల్, మార్చి 27,ప్రభాతవార్త : మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్స్, మెదక్ ప్రభుత్వ రక్తనిధి కేంద్రం సహకారంతో గురువారం నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం విజయవంతమైంది. నర్సాపూర్ పట్టణంలోని డిగ్రీ కళాశాల విద్యార్థులు 10 రోజులపాటు ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాల్లో భాగంగా ప్రతిరోజు ఒక గ్రామంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.. అందులో భాగంగానే ఆ కళాశాల విద్యార్థిని విద్యార్థులు రక్తదానం చేశారు.. రక్తదానం విషయములో విద్యార్థులకు అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ స్టేట్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దామోదర్, నర్సాపూర్ డిగ్రీ కాలేజ్ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా శాఖ చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, జిల్లా కోశాధికారి డి.జి.శ్రీనివాసశర్మ, సభ్యులు దామోదర్ రావు, సతీష్ తో పాటు కళాశాల సిబ్బంది, మెదక్ ప్రభుత్వ రక్త నిధి కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే

-జహీరాబాద్ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్

జహీరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే అని, విధుల నిర్వాహనలో చేసిన సేవలను ప్రజలు కలకాలం గుర్తించుకుంటారని జహీరాబాద్ ఆర్‌టిసి డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. గురువారం డిపోలో కండెక్టర్‌గా సేవలు అందించిన బొంతప్ప పదవీ విరమణ పొందిన సందర్భంగా ఏర్పాటు చేసిన విడ్కోలు సభలో కండెక్టర్ దంపతులను మేనేజర్ శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందచేశారు. విధి నిర్వాహణలో బొంతప్ప చేసిన సేవల గుర్తింపుగా సంస్థ ఎండి సజ్జనార్‌తో బొంతప్ప సన్మానం అందుకున్న విషయాన్ని గుర్తు చేశారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన కండెక్టర్ బొంతప్పను సన్మానిస్తున్న జాకీర్‌హుసేన్

విగ్రహావిష్కరణ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి

ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

మనూర్, మార్చి 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని కమాల్‌పూర్‌లో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నారాయణఖేడ్, చెన్నూర్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, గడ్డం వివేక్, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిలు హాజరై ప్రసంగించారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతో కలుగుతున్న ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పాటిల్, మారుతి, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు సలీం, మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ సంగప్ప, టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, అంబేద్కర్ యువజన సంఘ: నాయకులు, యువకులు పాల్గొన్నారు.

పోషకాహారం అందించాలి : తహసీల్దార్

చిన్నశంకరంపేట, మార్చి 27,ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు పోషకాలున్న ఆహారం అందించాలని తహసీల్దార్ మన్నన్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. మహిళలకు గర్భిణీలకు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలన్నారు. అనంతరం కేంద్రంలోని చిన్నారులకు పండ్లు,బిస్కెట్లు అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ నాగరాణి, రాజు, సిబ్బంది తదితరులున్నారు.

నీమ్స్ పనులను వేగవంతం చేయాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే మాణిక్‌రావు

శాసన సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, మార్చి 27, ప్రభాతవార్త: నియోజకవర్గంలో గతంలో ఏర్పడిన నీమ్స్ ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. గురువారం శాసనసభ సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ 2011లో ఏర్పాటైన నీమ్స్ ఏర్పటై కర్మాగారాలకు శంకుస్థాపనలు చేసినా పనులు ముందుకు సాగడం లేదని గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నీమ్స్ పనులు చకచక సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని బాలికల ఉర్దూ మీడియం కళాశాలలో లెక్చరర్ల సమస్యతో విద్యార్థులు విద్య కుంటుపడుతోందని, ప్రభుత్వ లెక్చరర్లను నిమించి విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా చూడాలన్నారు.

రథోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీకి ఆహ్వానం

చౌటకూరు, మార్చి 27, ప్రభాతవార్త: ఈ నెల 30వ తారీఖున మండల కేంద్రమైన చౌటకూరులో కొనసాగే శ్రీ అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలకు హాజరు కావాలని భారతీయ జనతా పార్టీ నాయకులు గురువారం పట్టభద్రులు ఎమ్మెల్సీ సి అంజిరెడి, బిజెపి జిల్లా అధ్యక్షురాలు సి గోదావరిలకు ఆహ్వాన పత్రికలు అందచేశారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి, గోదావరిలు మాట్లాడుతూ ఉత్సవాలకు హాజరవుతామన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం పాలించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్ష, కార్యదర్శులు నీరుడి ప్రవీన్‌కుమార్ ముదిరాజ్, ప్రవీణ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గొంగ్లూరు జనార్ధన్, ముకుందం ముదిరాజ్, సొర రాజకుమార్, సుధాకర్‌గౌడ్, మోహన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అంజిరెడ్డికి ఆహ్వాన పత్రికను అందచేస్తున్న బిజెపి నాయకులు

ఆర్‌వైవికి యువకులు దరఖాస్తు చేసుకోవాలి : ఎంపిడివో

రామాయంపేట మున్సిపాలిటీ, మార్చి 27, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువవికాసం పథకం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీ లబ్దిదారుల కోసం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు ఉత్తర్వులు జారీ చేసిందని ఎంపీడీవో శాజీలొద్దిన్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పైన తెలిపిన కమ్యూనిటీలకు చెందిన యువతకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ఆర్థిక స్వయం సమృద్ధి, వ్యవస్థాపక సామార్థ్యాలను పెంపొందించడానికి ఈ పథకం సంబంధిత కార్పొరేషన్ల ద్వారా అమలు చేయడానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఆమోదించడబడిన కార్యాచరణ ప్రకారం గ్రామీణ ప్రాంతాల వారికి సంవత్సరానికి రూ. లక్షా 50వేలు ఆదాయం, పట్టణప్రాంతాలు, మున్సిపాలిటీవారికి రూ. 2 లక్షలు కలిగి ఉండాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా అన్ని కులాలల వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రూ. 4లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. దీనిలో కనీసం 60 నుండి 80 శాతం వరకు సబ్సిడీ అందిస్తుందన్నారు. దరఖాస్తులు చేసుకొనే యువకులకు కావాల్సిన పత్రాలు 1. ఆధార్ కార్డు, 2. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 3. పాన్‌కార్డు, 4. పాసుపోర్ట్ సైజ్ ఫొటో, 5. రేషన్ కార్డు, 6.లబ్దిదారుడి ఫోన్ నంబర్ ఉండాలన్నారు. ముఖ్యంగా ఒక రేషన్‌కార్డు ఉండే ఆ కుటుంబ సభ్యులలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఈ పథకానికి అర్హులైన ఆసక్తిగల యువకులు మీసేవలో ఆన్‌లైన్ ద్వారా ఏప్రిల్ 5వ తేదీవరకు దరఖాస్తులు ఎంపిడీఓ కార్యాలయంలోగల హెల్ప్ డెస్క్‌లో అందచేయాలని, ఈ అవకాశాన్ని మండల వ్యాప్తంగా ఉన్న యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

29న దత్తగిరి ఆశ్రమంలో శని అమావాస్య పూజలు

ఝరాసంగం, మార్చి 27, ప్రభాతవార్త: ఈ నెల 29వ తేదీన శనివారం అమావాస్యను పురస్కరించుకుని మండల పరిధిలోని బర్దీపూర్ గ్రామంలోని శ్రీదత్తగిరి ఆశ్రమంలో లోకకళ్యాణార్థం శ్రీజ్యేష్టాదేవి సహిత శనైచ్చరులకు తైలాభిషేకం, యజ్ఞ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ పీఠాధిపతులు 1008 వైరాగ్య శిఖామణి అవధూతగిరి మహారాజ్ (అప్పగారు), పరమహంస పరివ్రాజకాచార్య 1008 మహంత్ ఆహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్‌లు తెలిపారు. 29న ఉదయం 5 గంటలకు తైలాభిషేకం, 9 గంటలకు యజ్ఞం, జయాది పూర్ణాహుతి, హారతి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఆశ్రామానికి చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు (అన్నదానం) అందచేస్తామన్నారు. ఆశ్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని మహారాజ్‌లు సూచించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేసిన నగేష్ శెట్కార్

మనూర్, మార్చి 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని మాయికోడ్ గ్రామానికి చెందిన శేరి ప్రభాకర్ తనయుడు అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికత్సలుఅందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ పథకంలో చెక్కు మంజూరు చేయించగా గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్ కుటుంబ సభ్యులకు చెక్కును అందచేశారు. చెక్కును అందుకున్న ప్రభాకర్ కుటుంబ సభ్యులు ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, నగేష్‌కుమార్‌శెట్కార్‌లకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కర్నె శ్రీనివాస్, నాయకులు రాకేష్‌శెట్కార్, మండల అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్ ఉన్నారు.

వెల్తుర్‌లో మెగా హెల్త్ క్యాంప్

సదాశివపేట, మార్చి 27, ప్రభాతవార్త: బిగ్ టీవీ, మన హాస్పిటల్ సౌజన్యంతో గురువారం మండల పరిధిలోని వెల్తుర్‌లో ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంప్‌ను సిడిసి చైర్మన్ గడిలా రాంరెడ్డి, సిఐ మహేష్‌గౌడ్ ప్రారంభించారు. ప్రజలు వైద్య శిబిరానికి చేరుకుని వైద్య పరీక్షలు (మధుమేహ, బిపి ఈసీజి తదితర) చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తూ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ, మండల అధ్యక్షులు సత్యనారాయణ, చాట్ల సిద్దన్న పాటిల్ నాయకులు నవీన్ యాదవ్, ప్రభు, శ్రీనివాస్‌రెడ్డి, అసుపత్రి డైరెక్టర్ నేహా ముదిరాజ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌వైవిని యువత సద్వినియోగం చేసుకోవాలి

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్

మునిపల్లి, మార్చి 27, ప్రభాతవార్త: రాజీవ్ యువ వికాస్ పథకాన్ని (ఆర్‌వైవి)ని ప్రతి యువత సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగన్నగారి సతీష్‌కుమార్ అన్నారు. గురువారం సతీష్ కుమార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 4లక్షల వరకు సబ్సిడీతో కూడిన రుణాలను అందించేందుకు సిద్దంగాఉందని పేర్కొన్నారు. 5లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పథకం అమలుకు ప్రభుత్వం 6వేల కోట్ల రూపాయలను అందినుందన్నారు. యువత ఆర్‌వైవి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకుని ధరఖాస్తు పత్రాలను మండల పరిషత్ కార్యాలయంలో అందచేయాలని సతీష్‌కుమార్ సూచించారు.

వేతనాలు వెంటనే విడుదల చేయాలి

సంగారెడ్డి టౌన్, మార్చి 27, ప్రభాతవార్త: స్కావెంజర్ల వేతనాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర టీచర్ల యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్ రాథోడ్‌లు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా విద్యాధికారి ఎస్ వెంకటేశ్వర్లుని కలుసుకుని వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సయ్యద్ సాబేర్ అలీ, శ్రీనివాస్‌రాథోడ్ మాట్లాడుతూ పాఠశాలల పరిశుభ్రత కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వార నియామకం చేపట్టిన స్కావెంజర్ల వేతనాల గురించి డిఈఓ దృష్టికి తీసుకుపోగా డిసెంబర్ నుంచి మార్చి మాసాలకు సంబంధించిన వేతనాలను ఒకే మారు ఏప్రిల్ మొదటి వారంలో కలెక్టర్ ఆదేశాల మేరకు విడుదల చేస్తామన్నారన్నారు. గత సంవత్సరం స్పాట్ వాల్యుయేషన్‌కు సంబంధించిన రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరామన్నారు. 2025 మార్చిలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్‌లో అనారోగ్య తదితర కారణాలు, చంటి పిల్ల తల్లులు లాంటి వారిని విధులనుంచి మినహాయింపు ఇవ్వాలని, స్పాట్ వాల్యూయేషన్ చేసేందుకు ముందుకు వచ్చిన ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని సూచించామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష